క్లుప్తంగా

స్మిత సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలి



నవీపేట: వికలాంగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మండలంలోని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె వికలాంగులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు గంగాధర్, సతీష్‌కుమా ర్, రాజు, వెంకట్, సావిత్రి లక్ష్మన్, గంగాధర్ ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి



బోధన్: మండలంలోని అమ్దాపూర్‌లోగల కస్తూర్బా విద్యాలయ సమస్యలను పరిష్కరించాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియోజకవర్గ చైర్మన్ కర్రోల్ల సాయిలు సుభాష్ కోరారు. ఈమేరకు వారు శుక్రవారం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్‌ను కలిసి, వినతిపత్రం అందజేశారు. నాయకులు మంగల్పాటి లింగం, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

బోధన్: హైదరాబాద్‌లోని మలక్‌పేట అంధ పాఠశాలలో ఇటీవల మూడో తరగతి విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్)జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలికలపై పాఠశాల స్కావెంజర్ నరేష్ (25) అఘాయిత్యానికి పాల్పడ్డాడని, నిందితుడిపై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు.

విద్యారంగానికి తీవ్ర అన్యాయం



ఆర్మూర్‌టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేశాయని యూఎస్‌ఎఫ్‌ఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి నాగరాజు అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శుక్రవారం యూఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% ఇది గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ అన్నారు. విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, అవసరమైన నిధులు కేటాయించాలన్నారు.

అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదు



ఆర్మూర్‌టౌన్: పసుపు బోర్డు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేగాం యాదగిరి, బీజేపీ ఆలూర్ మండల అధ్యక్షుడు గిరీష్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు యూనియన్ బడ్జెట్ విషయంలో ఏమి తెలియకుండా ఎంపీ, ఎమ్మెల్యేలపై మాట్లాడటం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా గ్రామాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే, ఎంపీపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన



వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ గ్రామంలో ప్రజలకు శుక్రవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈసందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. ఎవరూ కూడా ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు వివరాలు, ఓటీపీని ఎవరికీ చెప్పరాదని తెలిపారు. సైబర్ మోసాలు ఏ విధంగా జరుగుతాయో వివరించారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హెడ్‌కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్లు విజయరామరాజు, శ్రీనివాస్, విజయ్‌కుమార్, అపర్ణ ఉన్నారు.

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



బోధన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు, విద్యార్థులు



బోధన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు



బోధన్‌లో మాట్లాడుతున్న ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్..



కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తున్న విద్యార్థినులు

ఆర్మూర్‌టౌన్/బోధన్‌టౌన్(బోధన్): ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నివాళులు అర్పించారు. ఆర్మూర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం మాజీ సైనికులు థామస్, అశోక్‌లను సన్మానించారు. లయన్స్ అధ్యక్షుడు పృథ్వీరాజ్, కార్యదర్శి మేక శ్రీకాంత్, తిరుపతి, ప్రిన్సిపల్ కనక మహాలక్ష్మి, అధ్యాపకులు ఉన్నారు. బోధన్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెంట్రల్ బ్యూరోఆఫ్ కమ్యునికేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీవో, ఏసీపీ మాట్లాడుతూ.. 199లో పాకిస్తాన్ సైనికులు, ఉగ్రవాదులు భారత భూభాగాన్ని అక్రమించుకోవాలని చొరబడివస్తే భారత సైనికులు అపరేషన్ విజయ్ పేరుతో పాక్ సైనికులను తరమికొట్టారని, ఈ యుద్ధంలో పలువురు జవాన్లు వీరమరణం పొందారని అన్నారు. నాటి కార్గిల్ విజయాన్ని స్మరించుకుంటు రజతోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన, దేశ భక్తి గేయ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పట్టణంలో బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో 500 మీటర్ల త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని విజయసాయి ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో కార్గిల్ దివస్‌లో భాగంగా అమర జవాన్‌లకు విద్యార్థులు నివాళులు అర్పించారు. ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ధర్మనాయక్, ప్రిన్సిపాల్ సురేష్, జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారిణి రసూల్‌బి, సీడీపీవో జానకి, ఎన్‌సీసీ క్యా డెట్లు, సతీష్‌కుమార్, కప్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రాల పరిశీలన



బోధన్‌లో ప్రజాపాలన కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

బోధన్‌రూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్‌లో వచ్చే సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీవో మధుకర్, పీఆర్ ఏఈ సాయిలు, తదితరులు ఉన్నారు.

రుద్రూర్: కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. పోతంగల్ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కోటగిరి కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు పరిశీలించారు. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఎంపీవో చందర్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి సవితరాణి ఉన్నారు.

ఆధ్యాత్మికం..

■ ఘనంగా పెద్ద పోచమ్మ పండుగ



రుద్రూర్: కోటగిరిలో పెద్ద పోచమ్మ పండుగను శుక్రవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలోని అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. కర్నె గజేందర్, కాపుగండ్ల శ్రీనివాస్ ,చిత్తరి శ్రీనివాస్, కొక్కొండ శ్రీనివాస్, చిత్తరి గంగారం, గాండ్ల భూమయ్య, నడిపి గంగారం, లింగం, సాయిలు పాల్గొన్నారు.

■ పాఠశాలలో బోనాల వేడుకలు



నవీపేట: మండల కేంద్రంలోని స్కాలర్స్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన బోనాల ఉత్సవాలు అలరించాయి. నూతన వస్త్రాలను ధరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనాలను తలపై ఎత్తుకుని మొక్కులు మొక్కారు. కరస్పాండెంట్ శ్రీనివాస్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

■ బోధన్ తహసీల్దార్‌గా విఠల్



బోధన్‌రూరల్: బోధన్ తహసీల్దార్‌గా విఠల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన గంగాధర్ నిజామాబాద్ కలెక్టరేట్ సూపరింటెండెంట్‌గా బదిలీ అవ్వగా నిర్మల్ జిల్లా నుంచి విఠల్ బదిలీపై వచ్చారు.

■ పీహెచ్‌సీ వైద్యాధికారిగా రాజ్‌కుమార్



బోధన్: సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా రాజ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సారంగపూర్ జైలుల్లో వైద్యులుగా పని చేసిన అయన బదిలీపై వచ్చారు. ఇది వరకు పనిచేసిన వైద్యాధికారిణి డిచ్‌పల్లికి బదిలీపై వెళ్లారు.

■ ఏర్గట్ల తహసీల్దార్‌గా శ్రీలత



మోర్తాడ్: ఏర్గట్ల తహసీల్దార్‌గా శ్రీలత శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. భీమ్‌గల్ తహసీల్దార్‌గా పని చేసిన ఆమె బదిలీపై ఏర్గట్లకు వచ్చారు. ఇక్కడి తహసీల్దార్ యూసుఫ్ ఆర్మూర్ ఆర్‌డీవో ఏవోగా బదిలీ అయ్యారు.

■ మెండోరా తహసీల్దార్‌గా సంతోష్‌రెడ్డి

బాల్కొండ: మెండోరా తహసీల్దార్‌గా సంతోష్‌రెడ్డి



బాధ్యతలు చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం నుంచి ఆయన బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఇక్కడి తహసీల్దార్ సంతోష్ బదిలీపై నిర్మల్ జిల్లాకు వెళ్లారు.

■ రెంజల్ ఎంపీడీవోగా వెంకటేశ్‌జాదవ్



రెంజల్: మండల ఎంపీడీవోగా వెంకటేశ్‌జాదవ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన శంకర్ బదిలీ కావడంతో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఎంపీడీవోగా నియిమించారు. బోధన్‌లో పనిచేస్తున్న వెంకటేశ్‌ను జిల్లా అధికారులు రెంజల్‌కు బదిలీ చేయడంతో సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు.

'సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి'





మల్లారంలో నీటి ట్యాంకును పరిశీలిస్తున్న అధికారులు.. ఆలూర్‌లో..



నందిపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



ఆర్మూర్‌లోని ఓ ప్రయివేట్ పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న కమిషనర్ రాజు

సాక్షి నెట్‌వర్క్: ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు, వైద్యశాఖ సిబ్బంది తెలిపారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ పాత టైర్లు, నీటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. అలాగే పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ.. ప్రజలు ఇంటి పరిసరాల్లో నీరు నిలువ ఉండకుండా శుభ్రత పాటించాలన్నారు. మురికి కాలువలు, రోడ్లు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. నందిపేట్‌లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ప్రయివేట్ పాఠశాలలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ తనిఖీ చేశారు. బోధన్‌లో బల్దియా సానిటేషన్ అధికారులు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పోతంగల్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై కోటగిరి మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భీమ్‌గల్‌లోని మైనారిటీ పాఠశాలను మెడికల్ ఆఫీసర్ అజయ్ పవార్ పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బోధన్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజు పర్యటించారు. ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. రాకాసీపేట్‌లోని బాలుర వసతిగృహాన్ని తనిఖీచేశారు.







శక్కర్‌నగర్ కాలనీలో కుండీలోని నీటిని పారబోస్తున్న బల్దియా సిబ్బంది.. ఏర్గట్లలో.. బోధన్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజు

సంక్షిప్తం

చికెన్ సెంటర్‌పై ఫిర్యాదు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని యోగేశ్వర కాలనీ సమీపంలో ఓ చికెన్ సెంటర్ నిర్వాహకుడిపై శుక్రవారం స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు చికెన్‌సెంటర్ తనిఖీ చేయగా మృతిచెందిన కోళ్లు, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో జరిమాన విధించారు. శానిటరి ఎస్సై గజానంద్, ఎన్విరాల్‌మెంట్ అధికారి పూర్ణమౌళి, రమేష్, అక్షయ్ ఉన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



బోధన్: సాలూర మండలంలోని తగ్గెల్ల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం వర్ని మండలానికి చెందిన మాదాల చారిటబుల్ ట్రస్ట్ వారు విద్యార్థులకు ఉచితంగా లాంగ్ నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ట్రస్ట్ మేనేజర్ రవీంద్రనాథ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి, గ్రామ పెద్దలు దేవ్‌రావు, రత్నాకర్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తులు

బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి క్రీడాకారులకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విఘ్నేష్ గౌడ్ క్రీడా దుస్తులను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిధులను కేటాయించాలి



వర్ని: చందూర్ మండల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి, అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీవో లీలావతి బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే నివాసంలో ఆయనను శుక్రారం ఎంపీడీవో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సర్పంచులు సత్యనారాయణ, సాయిరెడ్డి, సొసైటీ చైర్మన్ అశోక్ ఉన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్‌ను కలిసిన కమిటీ ప్రతినిధులు

బోధన్: నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ నేషనల్ చైర్మన్ మహ్మద్ యాసిన్‌ను శుక్రవారం హైదరాబాద్‌లోని హైకోర్టులో కమిటీ ఉమ్మడి జిల్లా ప్రతినిధులు కలిశారు. ఆయనకు వివిధ రంగాల ప్రజల సమస్యలను వివరించారు. నాయకులు అబ్బాగోని లక్ష్మీనర్సయ్యగౌడ్, వీవీ రామచంద్రరావు, మహిపాల్ ఉన్నారు.

రాయల చంద్రశేఖర్ సంతాప సభ



బోధన్: పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో శుక్రవారం సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్(ప్రజాపంథా) కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నాయకులు ప్రభాకర్, మల్లేష్, గంగాధర్, నాగన్న, పార్వతిచ రాజేశ్వర్, సుల్తాన్, సాయిలు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని అభంగపట్నం గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో రాయల చంద్రశేఖర్ సంతాప సభ నిర్వహించారు. నాయకులు నరేందర్, రాజేశ్వర్, లింబాద్రి, హన్మండ్లు, కవిత పాల్గొన్నారు.

సాహు మహరాజ్‌కు నివాళులు



వేల్పూర్: రామన్నపేట్‌లో రిజర్వేషన్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఛత్రపతి సాహూ మహరాజ్‌కు శుక్రవారం అంబేద్కర్ యూత్ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. యూత్ సభ్యులు బాబూరావు, సుమన్, వినోద్, దినేశ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

పెర్కిట్: పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలని ఆలూర్ మండలం మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ ఎం కుంట శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షా సప్తాహం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు తయారు చేయడంలో నైపుణ్యాలు, నిలువ చేసే పద్ధతులను ప్రదర్శించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్తార్, సాగర్, జ్యోతి, సాయన్న, నరేశ్, ప్రమీల రాణి, సుజాత, పీడీ రాజేందర్‌రెడ్డి, ఉమేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒలింపిక్ క్విజ్ పోటీల్లో ప్రతిభ



భీమ్‌గల్: ఇటీవల ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలంపిక్ క్విజ్ కాంపిటేషన్‌లో భీంగల్ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని వాణి ఐదవ స్థానం కైవసం చేసుకొంది. ఈసందర్భంగా శుక్రవారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈగ సంజీవ రెడ్డి, ప్రదాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్యల ఆధ్వర్యంలో విద్యార్థినిని సత్కరించారు. ఉపాధ్యాయులు రఘువాస్, రాజ్ కుమార్, సంపూర్ణ, రాములు, వాసు దేవ్, వినోద్‌సాగర్, భూమేశ్వర్, మురళి, గంగామణి లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు



భీమ్‌గల్: మండలంలోని చేంగల్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వర్ద్ సంస్థ ఆధ్వర్యంలో కౌమార దశలో వచ్చే మార్పుల గురించి అవగాహన కల్పించారు. సంస్థ మానిటరింగ్ కోఆర్డినేటర్ రాజు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ లావణ్య, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులున్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



భీమ్‌గల్: భీమ్‌గల్ నుంచి ఏర్గట్లకు బదిలీ పై వెళ్తున్న తహసీల్దార్ శ్రీలతను కాంగ్రెస్ నాయకుడు మల్లెల లక్ష్మణ్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, సిబ్బంది ఉన్నారు.

జీపీ కార్యదర్శికి..

మాక్లూర్: బదిలీపై వెళ్తున్న చిక్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేశ్‌ను గ్రామస్తులు శుక్రవారం సన్మానించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి నవీన్‌ను సన్మానించారు. మాజీ సర్పంచ్ గుండు రవి, కారం సుజాత, భోజన్న, బూరోళ్ల సతీశ్, ఎడ్ల అశోక్, దేవేందర్, షేక్ షబ్బీర్, రంజాన్, పి సాయిలు, సాగర్, సాయగౌడ్ పాల్గొన్నారు.

ఎంపీవో, సెక్రెటరీలకు..

భీమ్‌గల్: బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్తున్న ఎంపీవో గంగామోహన్, పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో సంతోష్ కుమార్ సత్కరించారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు వినీల్, కిషన్, శ్రీనివాస్, రాజు, హేమ, అనూషలను సత్కరిచాంచారు. పంచాయతీ సెక్రెటరీలు, కారోబార్లు, ఉపాధి హామి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పెర్కిట్: ఆర్మూర్ మండలం పిప్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను హెచ్‌ఎం విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్, వేణు గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి



నవీపేట: నవీపేట మేజర్ జీపీలో అలుముకున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జనవికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ తెడ్డు పోశెట్టి ఆధ్వర్యంలో యువకులు కార్యదర్శి రవీందర్ నాయక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్, జడల నరేశ్, నర్సింహులు, వినయ్, సద్దాం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 9న మహాధర్నా

బోధన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 9న ఢిల్లీలో మహాధర్నా తలపెట్టారు. శుక్రవారం సాలూర మండలంలోని మందర్నా గ్రామంలో మహాధర్నా కరపత్రాలను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాగ్మరే నాగురావు ఆవిష్కరించారు. నాయకులు రాము, యాదు, శివాజీ, పరమేశ్వర్ పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	గల్లీ గ్యాంగ్‌స్టార్ (తెలుగు) - 12.40, పురుషోత్తముడు - 4.00, 7.10, ఆపరేషన్ రావన్ (తెలుగు) - 10.20
స్క్రీన్-2 -	డెడ్‌పూల్ 3డీ (తెలుగు)- 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-3 -	రాయన్ (తెలుగు) - 01.00, 4.10, 7.20, 10.30
స్క్రీన్-4 -	రాయన్ (తెలుగు) - 11.20 కల్కి 2898 ఏడీ (తెలుగు) - 2.30, 6.15, 10.00